Department of English is organized 3rd Out Reach Programme in Boath, Adilabad on 30th, Dec, 2016:

The schedule of the programme is as follows:

a) Z.P.S.S (Girls)- Mr. E.Satheesh and . Mr. Venkateshwarlu
b) Z.P.S.S (Boys) - Mr.Vijay Kumar and Mr.Shankar
c) Z.P..H.S (Co-Education) - Mr.Sreenivas and Mr. Rajanikanth
e) Government Junior College- Mr. Krushsna Prasad and Mr. Ashwin
f) Vagdevi Junior College and Degree College- Ms.Lakuma and Mr. Mr. Vasanth and Mr.Shankar

The following topics will be taught to the students of above mentioned educational institutions.

1. English Language Awareness
2. Basic Communication skills
3. Basic Soft Skills
4. English language grammar

# పాఠశాలల్లో ఇంగ్లీష్ భాష పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్

**బోథ్:** మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలతో పాటు కస్తూర్బా, బాలికల ఉన్నత పాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల్లో శుక్రవారం ఇంగ్లీష్ భాష పై పట్టు సాధించే విధంగా ప్రొఫెసర్లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ అక్రమ, వసంత్‌లు విద్యార్థులకు ఇంగ్లీష్ పై అవగాహన కలిగే విధంగా సులభమైన తరహాలో ఇంగ్లీష్‌ను నేర్చుకోవడం, మాట్లాడడం పై అవగాహన కలిగించారు. ఇంగ్లీష్ భాషలో పదజాలన్ని ఏ విధంగా వాడాలనేది వివరించారు.ఇంగ్లీష్‌ను ఉచ్చరించడం కోసం విద్యార్థులకు పూర్తి స్థాయిలో వివరించారు. వీసీ సత్య నారాయణ ఆదేశాల మేరకు బాసర సరిహద్దు జిల్లాల విద్యా సంస్థల్లో ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రొఫెసర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారులు కార్తీక్, నరేష్, చిన్నయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 31 December 2016
epaper.andhrajyothy.com//c/15751349

# ఆంగ్లంపై అవగాహన సదస్సు

బోథ్, డిసెంబర్ 30(కెఎన్ఎన్)

ఆంగ్లంపై అవగాహన సదస్సును బాసర ట్రిపుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్లు లక్రమ వసంత్, కృష్ణ ప్రసాద్‌లు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆంగ్లంపై అవగాహన కల్పించారు. కంప్యూటర్ యుగంలో ప్రతీ విద్యార్థికి ఆంగ్ల విద్య ఎంతో అవసరమని వారు సూచించారు. అధ్యాపకులు , ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల పట్ల ఆంగ్ల విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ సంబాషణ నైపుణ్యాలను నేర్చుకుని ప్రాథమిక అంశాల గురించి వ్యాకరణాలను ఎలా నేర్చుకోవాలో దానికి అనుసరించాల్సిన మెళుకువలను సులభ మార్గాలను  గుర్తించి ప్రాథమిక అంశాలను , ఇంగ్లీష్ భాష పదజాలాలు ఎలా అర్థం చేసుకోవాలో వాటికి సంబంధించిన ఉచ్చరణను మెరుగు పర్చుకోవాలో వాటి గురించి ఇంకా పదవతరగతి పరీక్షల్లో ఇంగ్లీష్ ప్రీఫైనల్ కోసం ఎలా ప్రిపేర్ కావాలో అనువాద పద్దతుల గురించి ఈకార్యక్రమలో విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమం విసి సత్యనారాయణ ఆదేశాలతో బాసర పరిసర గ్రామాలకు సరిహద్దు జిల్లాల విద్యాసంబంధమైన సేవలను అందజేయాలనే ఉద్దేశంతో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. పరిసర ప్రాంతాల విద్యార్థులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాల్గొని పట్టు పొందాలని అన్నారు. ఇంగ్లీష్ శాఖ అధ్యక్షులైన  ఉజ్జర్ శంకర్ పర్యవేక్షిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంగ్లిషులో పట్టు సాధించాలి

బోథ్, నమస్తే తెలంగాణ : పాఠశాల దశ నుంచే విద్యార్థులు ఇంగ్లిషులో పట్టు సాధించాలని ప్రొఫెసర్లు లకుమ, సతీశ్ సూచించారు. శుక్రవారం బోథ్‌లో పాఠశాలలు, కళాశాలల్లో ఆర్జీకేటీయూ బాసర, ఇంగ్లిషు శాఖ ఆధ్వర్యంలో ఔట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని మెళకువలు పాటిస్తే సులభంగా ఇంగ్లిషులో సంభాషించవచ్చన్నారు. వ్యాకరణాలు, భాష నేర్చుకునే విధానం వివరించారు. పదో తరగతి విద్యార్థులు ఇంగ్లిషు వార్షిక పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలో తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు వసంత్, వెంకటేశ్వర్లు, కుమ్మరి కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం బారె శశికళ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బీ?కార్తీక్, నరేశ్, చిన్నయ్య, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సతీశ్

Sat, 31 December 2016
epaper.namasthetelangaana.com//c/15750754

# ఆంగ్లంతో భవిష్యత్తుకు భరోసా..

బోథ్ : ఆంగ్ల భాష నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని బాసర ట్రిపుల్‌ఐటీ ప్రొఫెసర్స్ జి. శంకర్, లకుమ, కృష్ణ ప్రసాద్, వసంత్ రావ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ (బాలికలు), జెడ్పీఎస్ఎస్ (బాలురు), ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాల, కస్తూర్బా పాఠశాలలో ఆంగ్లం భాషపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంభాషణ నైపుణ్యాల్లో ప్రాథమిక అంశాలు, ఇంగ్లీష్ భాష, వ్యాకరణములు ఎలా నేర్చుకోవాలో దానికి అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. సాఫ్ట్ స్కిల్స్‌లోని ప్రాథమిక అంశాలను, ఇంగ్లీష్ భాషలోని పదజాలాన్ని ఎలా అర్థం చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లీష్ భాషపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో బాసర ట్రిపుల్‌ఐటీ వీసీ సత్యనారాయణ గౌడ్ ఆదేశాలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీ నివాస్, ప్రధానోపాధ్యాయురాలు శశికల, వి ష్ణు వర్ధన్, ఎస్ఎస్ఎస్ అధికారులు బి.కార్తీక్, నరేష్, చిన్నయ్య, సత్యనారాయణ, సతీష్, సురేష్, ముత్యం, దీప,శైలజ, నవత పాల్గొన్నారు.